**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : మార్చి 8, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్ధం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: కేంద్ర నిధులపై శ్వేతపత్రం ప్రకటించాలని...**

రాష్ట్ర విభజన చట్టంలో రాష్ట్ర అభివృద్ధికి కొన్ని నిర్దిష్ట హామీలను కేంద్రం ఇచ్చింది. మరికొన్ని పార్లమెంటులో ప్రధానమంత్రి ప్రకటించారు.

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ప్రజలు భావిస్తున్నారు. విభజన హామీలను ఉదా : వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజి, రాష్ట్ర బడ్జెట్‌లో లోటు భర్తీ చేయడానికి నిధులు, రాజధాని నిర్మాణానికి హామీ మేరకు నిధులు కేటాయింపు లాంటివి అమలు కాలేదు. జాతీయ విద్యాసంస్థలు కొన్ని వచ్చినా కేంద్ర విశ్వవిద్యాలయం, గిరిజన యూనివర్శిటీ లాంటివి, పోలవరం ఇతర సాగునీటి ప్రాజెక్టులకు నిధులు అమలుకు నోచుకోలేదు. ప్రత్యేకహోదా, విశాఖకు రైల్వేజోన్ ఏర్పాటు గురించి పట్టించుకోలేదు. మరోవైపు వివిధ ప్రాజెక్టుల క్రింద కేంద్రం నుండి రాష్ట్రానికి 1.40 లక్షల కోట్ల నిదులు అందించామని బిజెపి జాతీయ నేతలు చెబుతున్నారు.

అందువల్ల రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఏమి కోరింది?, కేంద్రం ఏమి సహాయం చేసింది అన్న వివరాలను రాష్ట్ర ప్రజలముందు వుంచడం జరగాలి. కనుక రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కోరుతున్నాము.

వాస్తవంగా హామీలు అమలు కానందున రాష్ట్ర విభజన అనంతరం ప్రజల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న బావం బలంగా ఉంది. కనుక ప్రతిపక్షాలు, మేధావులు తదితరుల సహకారం కూడా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి